జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 4 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 5



# పొగమంచులో వాహన ప్రయాణం ప్రమాదకరం

◆ పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** : దట్టమైన పొగమంచు సమయాల్లో వాహన ప్రయాణం ప్రమాదకరమని,అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు నివారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం తెల్లవారుజామున సత్తుపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారని,పొగమంచు కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని

మిగతా 2 లో...



# కారు డివైడర్ కు ఢీకొని.... ముగ్గురు యువకులు మృతి

**ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి, సీఐ**



**సత్తుపల్లి, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):** అతి వేగంతో కార్ డివైడర్ ఢీకొట్టిన సంఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామం నుంచి ఎస్ డి సాజిత్(21), సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన సిద్దేశి జాయ్(21) మర్సకట్ల శశివర్ధన్(12) అన్నపురెడ్డిపల్లి మండలం అదే గ్రామానికి చెందిన తలారి అజయ్, చంద్రుగొండ మండలానికి చెందిన షేక్ ఇమ్రాన్ చంద్రుగొండ నుండి

మిగతా 2 లో...



# సేంద్రియ సాగు ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటి

◆ పది వేల బయో ఇన్ పుట్ పరిశోధన కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ, తెలంగాణ రాష్ట్రంలో పురోగతి వివరాలేంటి

◆ లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

◆ జవాబిచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక రైతులు తమ పంటచేలల్లో రసాయనిక ఎరువుల వినియోగానికి బదులుగా సేంద్రియ సాగును ప్రోత్సహించేలా బయో ఇన్ పుట్ రీసెర్చ్ సెంటర్ల బీఆర్సీ ఏర్పాటుకు రాష్ట్రాల్లో

మిగతా 2 లో...

# దేశినేనిపాలెం చెక్ పోస్ట్ వద్ద అక్రమ ధాన్యం రవాణా సన్న వడ్ల బోనస్ కోసం అక్రమ రవాణా

◆ లారీ సీజ్ మధిర పోలీసుల చర్యలు... కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర మండలం దేశినేనిపాలెం వ్యవసాయ చెక్ పోస్ట్ వద్ద ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలోకి అక్రమంగా తీసుకువస్తున్న ధాన్య లారీని అధికారులు పట్టుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సన్నవడ్లపై అందిస్తున్న బోనస్ ను దుర్వినియోగం చేస్తూ, తెలంగాణలో అమ్మకాల కోసం అనుమతిలేకుండా ధాన్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. చెక్ పోస్ట్ డ్యూటీలో

మిగతా 2 లో...

# అంతర్జాతీయ దివ్యాంగుల పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

◆ దివ్యాంగులకు బస్ పాసులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి




**సత్తుపల్లి డిసెంబర్03(ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా సిద్దారం రోడ్డులోని స్వర్ణిక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి

మిగతా 2 లో...

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన ఏసీపీ వసుంధర యాదవ్





**కల్లూరు డిసెంబర్ 03 ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. తల్లాడ మండలం గ్రామపంచాయతీ కార్యాలయం లో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు.

## పాఠశాల విద్యార్థుల తాగునీటికి సింగరేణి జి.ఎం సాయం



**సత్తుపల్లి డిసెంబర్03(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని కిష్టారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో బోరు బాయి మోటర్ పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో,గత కొద్దిరోజులుగా విద్యార్థులు త్రాగునీరు లేక అవస్థ పడడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు లేఖ ద్వారా తమ సమస్యను సత్తుపల్లి ఏరియా సింగరేణి జి.ఎం చింతల శ్రీనివాస్ కు తెలియపరిచారు. స్పందించిన జి.ఎం సిబ్బందిని ఆదేశించి 10 వేల రూపాయల విలువ కలిగిన మోటర్, సంబంధించిన సామాగ్రిని పాఠశాలకు అందించారు. తమ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన జి.ఎం కీ కృతజ్ఞతగా సహచర సిబ్బంది, విద్యార్థులతో కలిసి జి.ఎం కార్యాలయంలో చింతల శ్రీనివాసరావు, సహకరించిన సిబ్బందిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. దివ్యాంగ ఉద్యోగులందరిని ఆహ్వానించి,జీవిత అనుభవాలను, రోజువారీ పనిలో ఎదుర్కొనే సవాళ్లను, వాటిని అధిగమించే మనోధైర్యాన్ని పంచుకునే అవకాశం కల్పించారు.దివ్యాంగత ఉన్నప్పటికీ తమ వృత్తి పట్ల చూపుతున్న అంకితభావం, క్రమశిక్షణ,కష్టం, సేవా భావం పట్ల కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ అధికారులు,సిబ్బంది ప్రశంసలు తెలియజేశారు.ప్రతిరోజూ ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, తమ పనిని నిబద్ధతతో నిర్వహిస్తున్న తీరు అందరికీ స్ఫూర్తిదాయకమని పాల్గొన్న అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషన ర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జామిన ర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఏసీపీ సహా పలువురు నగరపాలక సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. దివ్యాంగ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిలో మరింత మనోధైర్యాన్ని పెంపొందించేలా ఉత్సాహపరిచారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం, సేవా భావానికి గుర్తింపుగా మరియు వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా నిలిచింది అన్నారు.

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. రామారావు పాల్గొని మాట్లాడారు. డిసెంబరు 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నామని,దివ్యాంగుల రాజకీయ, సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక పరంగా ఎదుగుదలను ప్రోత్సహించేలా మనమందరం తోడుగా, అండగా వుందామని, హక్కులు పూర్తిగా గౌరవంగా అందేలా అధికారులు సహాయం చేయాలనీ, సమస్యలు, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని,సమాన అవకాశాలలో భాగస్వామ్యం చేయాలనీ, శారీరక వైకల్యత వల్ల దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడుతారని, వారి మానసిక, శారీరక ఆరోగ్యం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిరంతరం అవసరమైన సేవలు అందిస్తామని,క్యాన్సర్,హైపర్ టెన్షన్, మధుమేహం మొదలైన అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాలు ఏర్పాటుచేసి దివ్యాంగుల ఆరోగ్యం పట్ల మంచి నిబద్ధతతో కూడిన సేవలను అందిస్తామని, బుధవారం మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపా రు.వైద్య శిబిరంలో డాక్టర్లు కృష్ణచైతన్య, సాయి కుమార్,ఏ.ఎన్. ఎం.దయమణి,డి ఈ.ఓ.నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు అరుణ,వరలక్ష్మి, పద్మ, ఝాన్సీ, రఫి యా వైద్య సేవలు అందించారు.బాలసదనం ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ. బాలసదన్ లో పిల్లల దత్తత కోసం అప్లికిషన్లు పెట్టుకున్నవారి అప్లికేషన్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పరిశీలించాల్సి వుంటుంది కాబట్టి అందుకోసం బాలసదన్ ను సందర్శించారని,ఆర్.బి.ఎస్.కే. టీం ను పంపించి డాక్టర్, సిబ్బందితో ప్రతినెల బాలసదన్ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయిస్తానని, పిల్లలకోసం కావలసిన మందులను ప్రభుత్వ జనరల్ హాస్పటల్ నుండి ఏర్పాటు చేయిస్తానని, రొటీన్ చెకప్ లలో భాగంగా సమీప పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్, సిబ్బందితో వైద్యపరీక్షలు నిర్వహిస్తామని, బాలసదన్ పరిసరాలు పరిశుభ్రంగా వుండాలని, దోమలు పుట్టకుండా,కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలకు అందిస్తున్న భోజ నం, మంచి నీరు ఏర్పాట్లు సుచి, శుభ్రతతో పాటించాలని, కేర్ టెకర్స్ ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రాక్టీస్ లో పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.డి.రామరావు తెలిపారు.బాలసదన్ నిర్వాహకులు డి.సి.పి.వో టి. విష్ణు వందన,ఇంచార్జీ మేనేజర్ కే. యశోద, చైల్డ్ హోమ్ మరియు శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

---

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను మెప్మా ఆధ్వర్యంలో ఖమ్మం నగర పాలక సంస్థ ఘనంగా నిర్వహించింది.ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఈరోజు ఘనంగా నిర వ్వహించారు. కార్య క్రమానికి హాజరైన దివ్యాంగులందరికీ ప్రత్యేక హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా దివ్యాంగులు తప్పనిసరిగా సంఘాల్లో సభ్యులుగా చేరాలని మున్సిపల్ అధికారులు సూచించారు.సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయని,గ్రూపుల ఆధారంగా ప్రభుత్వ పథకాల కింద రుణాలు సులభంగా అందుతున్నాయని తెలియజేశారు. పీఎం స్వ నిధి స్కీమ్ కింద ఇప్పటికే అనేక మంది దివ్యాంగులకు ఒక్కో విడతగా 10,000నుండి 50,000వరకు రుణాలు మంజూరు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో రెండు కొత్త దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేసి రుణ మంజూరు పత్రాలను అందజేశారు.అదేవిధంగా కొంతమంది దివ్యాంగులు ఇందిరా మహిళా శక్తి ద్వారా జీవనోపాధి పొందుతున్నారని వివరించారు.ఇంకా వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా దివ్యాంగుల జీవన విధానాన్ని మెరుగుపర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని,మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి ద్వారా ఆదర్శంగా నిలుస్తున్న దివ్యాంగులను గుర్తించి మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా సత్కరించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, డిఎంసీ, టీఎంసీ, సి ఒ ల తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కారు డివైడర్ కు ఢీకొని ముగ్గురు యువకులు మృతి

(మొదటి పేజీ తరువాయి... )

టి జి 04ఏ 4744 అనే కారు బయలుదేరి తెల్లవారు జామున 5:00 గంటలకు డివైడర్ ను ఢీ కొట్టినారు. అతివేగంగా ఢీకొట్టడంతో సిద్దేసి జాయ్, మర్సకట్ల శశి వర్ధన్, ఎస్డీ సాజిత్ అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు సుమారు 100 అడుగుల దూరంలో పడిపోయినాయి. కారు వేగంగా డివైడర్ను ఢీకొట్టడంతో నుజ్జు నుజ్జు అయింది. తలారి అజయ్, షేక్ ఇమ్రాన్ తీవ్ర గాయాలు కాగా, అంబులెన్స్ లో ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రమాద స్థలానికి కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్, సీఐ టి శ్రీహరి సంఘటన స్థలానికి చేరుకొని, ప్రమాదం జరగటానికి కారణాలు పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వారంతా చిన్న వయసు వారే కావటం వలన ప్రభుత్వ ఆసుపత్రి మొత్తం రోదనలతో మిన్నంటి ఉంది.చేతికి అంది వచ్చిన కొడుకులు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా శోక సముద్రంలో మునిగినారు.

## సేంద్రియ సాగు ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటి

(మొదటి పేజీ తరువాయి... )

కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలపాల్సిందిగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ పరిశోధన కేంద్రాల పురోగతి వివరాలు తెలపాలన్నారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.ఇప్పటివరకు రాష్ట్రాల్లో 3,517బీఆర్సీల ఏర్పాటు రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో 10,000 బయో–ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్ల బీఆర్సీ ను ఏర్పాటు చేసేందుకు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ఎన్ఎంఎన్ఎఫ్ సిద్ధంగా ఉందని, ఇప్పటివరకు 3,517బీఆర్సీలను ఏర్పాటు చేసినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి తెలిపారు. క్లస్టర్ స్థాయి సంస్థగా రైతులకు ప్రత్యేక శిక్షణ,ప్రదర్శనలు ఉంటాయని,సొసైటీలు,రైతు ఉత్పత్తి సంస్థలు ,స్వయం సహాయక బృందాలతో ఈ బీఆర్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో 6 బయో–ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్లు తెలంగాణ రాష్ట్రంలో సేంద్రీయ సాగు ప్రోత్సాహకానికి 250 బీఆర్సీలను గుర్తించినట్లు, అందులో ఖమ్మం జిల్లాలో 6 ఉన్నాయని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి తెలిపారు. బీజామృత్,జీవామృత్,నీమాస్త్ర,దశపర్ని తదితర సేంద్రీయ ఎరువులను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు.రసాయనిక ఎరువులకు బదులు పంటల్లో తెగుళ్ల నివారణకు, మంచి దిగుబడికి ప్రణాళిక ప్రకారం సేంద్రీయ సాగును ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి... )

దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, దివ్యాంగులకు పంపిణీ చేసి, దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్టిసి బస్ పాసులను వారికి అందజేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, ఆంగోతు రామారావు, ఆర్టీసీ సిబ్బంది ఆనంద్, దివ్యాంగులు ఉన్నారు.

## అక్రమ ధాన్యం రవాణా సన్న వడ్ల బోనస్ కోసం అక్రమ రవాణా

(మొదటి పేజీ తరువాయి... )

ఉన్న వ్యవసాయ విస్తరణాధికారి, రెవెన్యూ అధికారులు ఇద్దరు పంచుల సమక్షంలో లారీని ధాన్యం లోడుతో సహా పంచనామా చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు మధిర టౌన్ ఎస్ హెచ్ ఓ డి.రమేష్,మధిర టౌన్ ఏస్ ఐ .కిషోర్ కుమార్ కేసు నమోదు చేసి, లారీని అదుపులోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు. అధికారులు అక్రమ రవాణా ప్రయత్నాలను అడ్డుకునేందుకు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలను మరింత కఠినతరం చేశామని మీడియా కి తెలియజేశారు.

## పొగమంచులో వాహన ప్రయాణం ప్రమాదకరం

(మొదటి పేజీ తరువాయి... )

స్వల్ప నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. పొగమంచు కారణంగా రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనదారులు పాదచారులను గమనించే సామర్థ్యం గణనీయంగా తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాహనాలను వేగంగా నడపకూడదని, ముందుగా వాహన పరిస్థితిని తనిఖీ చేసుకోవాలని,డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, అనుకోకుండా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నివారించాలని సూచించారు.

# ఆడబిడ్డగా ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాను కాకర్ల రేవతి

- గంగారం సర్పంచ్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థి కాకర్ల రేవతి
- అధిష్టానం,పెద్దల ఆశీస్సులు ఉన్నాయి గ్రామ ప్రజలు ఆశీర్వదించండి



**సత్తుపల్లి డిసెంబర్03(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో, ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన గంగారం, గ్రామపంచాయతీకి చెందిన కాకర్ల రేవతి అధిష్టానం, స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, గంగారం అభివృద్ధి ప్రదాత అయిన, మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గంగారం గ్రామ ప్రజల ఆశీస్సులతో బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్టం నాకు కల్పించినందుకు, గ్రామ పెద్దలు నాపై నమ్మకంతో,నన్ను బలపరిచినందుకు, ఎంతో ఆనందంగా ఉందని, పెద్దల దీవెనల, ప్రజల కోసం ప్రజాసేవ చేసేందుకు నిత్యం ప్రజలతో ఉంటూ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని, మీ ఆడబిడ్డగా నన్ను గెలిపించండి. మీ అందరి ఆశీస్సులు కావాలని అన్నారు. మీ అందరూ ఆశీస్సులు తో నన్ను ఏర్పాటు చేసుకున్నందుకు చాలా గర్వంగా ఉందని, గంగారం గ్రామ పంచాయితీ బాధ్యత నాపై పెట్టినందుకు,మీ నమ్మకాన్ని కచ్చితంగా అభివృద్ధి దిశగా కొనసాగిస్తానని, మీరు చెప్పినట్లుగా, మీ అడుగుజాడల్లో నడుచుకుంటూ, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా, సమస్యలేని గంగారం గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. గంగారం గ్రామ ప్రజలంతా ఒక తాటిపై ఉండి నా సేవ ద్వారా గంగారం గ్రామపంచాయతీ రుణం తీర్చుకుంటానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, ఎలాంటి సమస్య అయినా తీర్చిదిద్దుతానని, పెద్దలు సలహాలతో ముందుకు నడుస్తూ,అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. గంగారం ప్రజలందరూ నన్ను గెలిపించాలని, కచ్చితంగా సేవ చేస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచుతానని, ప్రతి ఒక్కరూ ఆశీస్సులు నాపై ఉంచి,ఆడబిడ్డగా గెలిపించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# సింగరేణి మండలంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన సీఈవో



**కారేపల్లి, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో బుధవారం గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలైన సందర్భంగా ఖమ్మం జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీక్ష రైనా సింగరేణి గ్రామపంచాయతీ, భాగ్యనగర్ గ్రామపంచాయతీ, సీతారాంపురం గ్రామపంచాయతీ, కోమట్ల గూడెం గ్రామపంచాయతీలను సందర్శించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్, మండల అధికారులతో నామినేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అని తెలుసుకొని వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పి. శ్రీనివాసరావు, ఎంపీ ఓ, ఎం. మల్లెల రవీంద్ర ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. గోపి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ఆత్మ హుతితో ప్రజ్వలించిన తెలంగాణ

- రాష్ట్రం సాకారం అయినా కానరాని ఫలితాలు
- పాలకుల విధానాలే తెలంగాణ వినాశానికి కారణాలు
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మలిదశ తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత చారి ఆత్మహుతితో తెలంగాణ ఉద్యమం ప్రజ్వదించిన ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం కల సాకారం చెందిందని , పాలకులు విస్తరిస్తున్న విధానాలే మన తెలంగాణ వినాశానికి కారణాలు అవుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి మళ్ళీ దశల త్యాగాలు బలిదానాల కారణంగానే మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తొలుత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ద్రోహులకు అందలం దక్కిందని , తెలంగాణ ఉద్యమకారులకు తప్పనిసరిగా న్యాయం చేస్తానని ప్రకటించిన సీ ఎం రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు గడిచిపోతున్న దానిపై ఎలాంటి కార్యాచరణ ప్రకటించకపోవడం విచారకరన్నారు. శ్రీకాంతాచారి వంటి ఎందరో తెలంగాణ ఉద్యమకారుల కృషి ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు . ఇతర రాష్ట్రాలలో ఆయా రాష్ట్రాల సాధనకు పాటుపడ్డ వారిని వారు సన్మానించుకుని , తగిన ప్రాతినిధ్యం కల్పించారని పేర్కొన్నారు. మన పాలకులు మాత్రం అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా లేనప్పుడు మరో విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కృషి చేస్తుందని , ఆ దిశగా నిర్మాణాత్మక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతుందన్నారు.ఉద్యమకారులు అంతా సంఘటితంగా మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఉద్యమకారులతోపాటు త్యాగాలు బలిదానాలు చేసిన కుటుంబాల సభ్యులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ,జంపాని అంజయ్య, తునికిపాటి చారి, కుక్క సత్యం, వడిత్యా రాజేష్‌నాయక్, ఉల్లోజు వెంకన్న,బొలికొండ పాపయ్య, కుర్రి ముత్తయ్య,ఎల్.రామస్వామి,సీతమ్మ, రామాంజనేయులు,మీగడ రామారావు, కాలింగ్ గురవయ్య, కూరపాటి కృష్ణమూర్తి, భువనగిరి నరసింహారావు, కట్టేగోల వెంకటేశ్వర్లు, తెలగమళ్ళ గోవిందు,అంబల రామారావు, మందడి వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం,పందిటి వెంకటేశ్వర్లు, ఉల్లంగి పద్మ,కలకోట అరుణ, వడ్డేబోయిన వెంకటేశ్వర్లు, కారింగుల లక్ష్మి, కెక్కెర్ల శ్రీనివాస్ రావు, కళాకారులు పమ్మి రవి, పాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో ఘనంగా మహా అన్నదానం

- మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మధిర ప్రెస్ క్లబ్





**మధిర ప్రజా జ్యోతి** మధిర శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం 18 వ మండల పూజలు, ఉత్సవములు ది. 17-11-2025 వ తేదీ నుండి ది. 03-12-2025 వ తేదీ వరకు ఘనంగా ఉత్సవాల నిర్వహించడం జరిగింది. మంగళవారం రాత్రి మధిర నగర పుర వీధులలో పల్లి వేట, పల్లి కురప్ప (శయ్య) కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. బుధవారం ఉదయం స్వామి వారికి ఆరట్టు (నదీ స్నానం), పసుపు కుంకుమలతో అభిషేకం చేసిన పిమ్మట మహా అన్నదానం కార్యక్రమం పసూరా గ్రూప్ అధినేత పబ్బతి వెంకట రవికుమార్ ఆరంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి ఉత్సవాలలోనూ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు చలువాది ధర్మారావు, శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు తగు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ళా శ్రీనివాసరావు, అధ్యక్షులు జీవి, ప్రధాన కార్యదర్శి అరుణ్, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, సహాయ కోశాధికారి యడవల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, కార్యదర్శులు చారుగుండ్ల నరసింహమూర్తి, వాసు, శంకరాచారి మరియు క్లబ్ సభ్యులు దేవిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది.

# ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

- ఎంపీడీవో పి శ్రీనివాసరావు



**కారేపల్లి,డిసెంబర్ 3, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని మండల సహాయ ఎన్నికల అధికారి అగు ఎంపీడీవో పి.శ్రీనివాసరావు బుధవారం విలేకరులతో తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మూడో విడతగా సింగరేణి మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీలలో నామినేషన్ల ప్రక్రియ కొరకు 41 గ్రామపంచాయతీ పరిధిలో 13 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశాము. నామినేషన్లు స్వీకరించుట కొరకు నామినేషన్ల కేంద్రంలో రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు అందుబాటులో ఉంటారు. ఈ నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుంది. నామినేషన్ వెయి అభ్యర్థుల కు ఏమైనా సందేహాలు ఉంటే నామినేషన్ కేంద్రాల వద్ద సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది . వారి వద్ద నుంచి సలహాలు సూచనలు తీసుకొని నామినేషన్ వేయాలని ఆయన పేర్కొన్నారు.నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఈనెల మూడు, నాలుగు, ఐదో తారీకులలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది . మొదటి రోజైన ఈరోజు 41 గ్రామపంచాయతీ పరిధిలో 8 మంది సర్పంచి అభ్యర్థులుగా, 12 మంది వార్డు సభ్యుల అభ్యర్థులుగా నామినేషన్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఘనంగా జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ప్రపంచ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మండల పరిధిలోని బనిగండ్లపాడు ఎస్ ఆర్ ఆర్.ఎం ప్ర ప్రాథమికోన్నత పాఠశాలలో గల భవిత సెంటర్లో జిఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జంగా గురునాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా దివ్యాంగులకు పలు రకాల ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం అందరూ సహపంక్తి భోజనం చేశారు ఈ సందర్భంగా జిఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు గురునాథరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమానురాగాలు కలిగి ఉండాలని వారిని చిన్న చూపు చూడకూడదని వారి పట్ల ఎటువంటి వివక్షతను చూపద్దని దివ్యాంగులందరూ తమ అవయవ లోపాన్ని మరచి ఉన్నత స్థాయికి ఎదగాలని దివ్యాంగులు దైవంశ సంభూతులని ఇలాంటి వారికి సేవ చేయటం భగవంతునికి సేవ చేయడం రెండు ఒకటేనని ఆయన పేర్కొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**కల్లూరు డిసెంబర్ 0 3 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సుప్రభా ఫౌండేషన్ కార్య నిర్వాహకులు మాగంటి సుధాకర్ రావు పరిగడుపు ప్రసాద్ రావు మరియు గొల్లమందల భాస్కరరావు దివ్యాంగుల పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. చుంద్రుపట్ల గ్రామ వాసి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పరిగడుపు నవీన్ కుమార్ దివ్యాంగుడును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్పెషల్ ఎడ్యుకేషన్ జి కళ్యాణి ఐఆర్పిలు సృజన సుధారాణి మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి ఐదు సూత్రాలు

## మృతులకు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రాగమయి

- 3 మృతి చెందటం దురదృష్టకరం



**సత్తుపల్లి డిసెంబర్03(ప్రజా జ్యోతి )**కారు డివైడర్ ను ఢీకొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ఆక్సిడెంట్ జరగడంతో, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలను తరలించగా, ఆమె మృతదేహాలను సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ముగ్గురు చిన్నారులు మృతి చెందటం బాధాకరమని, చేతికి అంది వచ్చిన కొడుకులు దూరమైతే ఆ బాధ ఆ కుటుంబానికి తీర్చలేనిదని, కొమ్మేపల్లి కాలనీ కి చెందిన సిద్దేసి జాయ్, మరసకట్ల శశివర్ధన్, మహబూబ్ నగర్ కు చెందిన సాజిత్ మృతదేహాలను సందర్శించి, సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని,ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలి

- ఎస్సై రమేష్ కుమార్




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలంలోని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు మండల ప్రజలందరూ సహకరించాలని స్థానిక సంస్థల్లోసర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులు మైకు పర్మిషన్ కోసం మీ సేవలో వంద రూపాయలు చలానా చెల్లించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేసి పోలీస్ ద్వారా ఎన్వోసీ తీసుకోవాలనీ సర్పంచ్ అభ్యర్థి మాత్రమే ప్రచారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రచారం చేసుకోవలెను. అలాగే మీటింగు లు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల లోపలనే ముగించవలెను. ప్రచారానికి ఉపయోగించే వెహికల్స్ పక్కాగా రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న వాటినే ఉపయోగించవలెను. ప్రచారం చేసే మైకు పలు దేవాలయాల దగ్గర, కోర్టుల దగ్గర, 100 మీటర్ల దూరంలో ప్రచారం నిర్వహించవలెను. ప్రభుత్వం నుండి వేతనం తీసుకునే ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తప్పవు అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయలు మించి తీసుకువెళ్లొద్దన్నారు. ఏదైనా అవసరం ఉండి డబ్బులు తీసుకెళితే వాటికి సరిపడా పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఎస్సై రమేష్ కుమార్ తెలియజేశారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ



**సత్తుపల్లి డిసెంబర్03(ప్రజా జ్యోతి )**మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల గ్రామపంచాయతీనీ అదనపు కలెక్టర్ శ్రీజ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నామినేషన్లు ఎక్కువగా ఉంటుందని, చెరుకుపల్లి కిష్టారం ,యాతాలకుంట,ల పంచాయతీల్లో వార్డు మెంబర్లు, సర్పంచుల నామినేషన్లు వేగవంతం కావడంతో ఆమె పరిశీలించారు. ఆర్ ఓ లతో మాట్లాడి స్క్రూట్ ని చేసిన తర్వాతే నామినేషన్ ఫామ్ తీసుకోవాలని, నామినేషన్ వేసే అభ్యర్థులకు ఏమైనా తెలియకపోతే దగ్గరుండి వారికి తెలియజేయాలని, నామినేషన్ అభ్యర్థులకు పూర్తి వివరాలు తెలియజేయాలని, నామినేషన్ ఎన్ని వచ్చాయి దరఖాస్తులను పరిశీలించారు. ఆమె వెంట తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు,ఎంపిఓ జోష్ణదేవి ఉన్నారు.

- పిల్లల ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ కె వి కృష్ణారావు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక టేకులపల్లి గురుకులంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ అధ్యక్షతన పిల్లల ఆరోగ్యం పై అవగాహన సదస్సు జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని ప్రసంగించారు.పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే 5 సుత్రాలు పాటించాలిఅన్నారు. ఈ 5 సుత్రాలు సమతుల్య ఆహారం ,ప్రశాంతమైన నిద్ర , శారీరక శ్రమ ,పరిశుభ్రత , వినోదం అని అయన పేర్కొన్నారు. సమతుల్య ఆహారం అంటే విటమిన్లు , మినరల్స్ , పీచు పదార్థాలు , పిండి పదార్థాలు ,మాంసకృతులు , కొవ్వు పదార్థాలు సమపాళ్ళలో ఉండాలన్నారు. పిల్లల ఎదుగుదలకు మూడు రకాల ఎలిమెంట్స్ అవసరం అని ఆయన తెలిపారు.ఐరన్ ,క్యాల్షియం ,జింకు . యాపిల్ గాని బెల్లం గాని ఖర్జూర పండ్లు , పాలకూర, మటన్ , బీట్రూట్ , మునగాకు , కిస్మిస్ లు లాంటివి తీసుకుంటే ఐరన్ వస్తుంది అయన అన్నారు. నువ్వులు, తమలపాకులు ,రాగిజావ లాంటివి తీసుకుంటే క్యాల్షియం లభిస్తుంది అయన పేర్కొన్నారు. బూడిద గుమ్మడి కాయ గింజలు , సన్ఫ్లవర్ గింజలు , పల్లీలు తినడం వల్ల జింకు వస్తది ఆయన తెలిపారు. ఇటువంటి పదార్థాలు తీసుకోవడం వల్ల చాలా వరకు జబ్బులు రాకుండా ఉంటాయని అయన అన్నారు.కావున పిల్లలకు రాగి జావను మజ్జిగలో గానీ బెల్లం వేసి తాపించాలి అని అయన తెలిపారు.నువ్వులు బెల్లం ఉండలు కలిపి తింటే ఐరన్ ఐరన్,క్యాల్షియం వస్తాయన్నారు. ప్రశాంతమైన నిద్రఅంటే పిల్లలు 6 నుంచి ఎనిమిది గంటలు విధిగా నిద్రపోవాలి అని అయన తెలిపారు. దీనివలన బాడీ అంతా రిపేర్ అయి రోగనిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహదపడుతుంది వివరించారు.శారీరక శ్రమ అంటే పిల్లలు ఉదయం పూట ప్రతి రోజు ఎండలో ఒక గంట సమయాన్ని కేటాయించి వాకింగ్ , రన్నింగ్ , సైక్లింగ్ , యోగ లాంటి వ్యాయామలు చేయాలన్నారు. దీనివలన శరీరం రిలీఫ్ అయ్యి హ్యాపీ హార్మోన్స్ విడుదల అయి మానసికమైన ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు . విటమిన్ డి వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహదపడుతుంది చెప్పారు. పరిశుభ్రత లో వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత లు ఉంటాయన్నారు . వ్యక్తిగత పరిశుభ్రత అంటే శరీరానికి శుభ్రంగా ఉంచుకోవడం , గోర్లు కత్తిరించుకోవడం . ఎప్పటికప్పుడు చేతులను హ్యాండ్ వాష్ తో శుభ్రంగా కడుక్కోవడం వల్ల చాలా రకాల జబ్బులు రాకుండా చూసుకోవచ్చు అని వివరించారు.పరిసరాల పరిశుభ్రత లో ఇంటి చుట్టుపక్కల పిచ్చి మొక్కలు , వేస్ట్ నీరు నిలవ లేకుండా చేయడం వల్ల దోమలు ఉండవు . దాని వలన మలేరియా , బోదకాలు , డెంగు లాంటి జబ్బులు రాకుండా ఉంటాయి తెలియజేశారు. వినోదం అంటే పిల్లలను సంతోషం పరిచే సినిమాలు , టీవీలలో కార్యక్రమాలు గాని , కామెడీ దృశ్యాలు పిల్లలు చూడటం వల్ల ఆహ్లాదము సంతోషం కలిగి మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. అని ఆయన అన్నారు. దీంట్లో భాగంగా పిల్లలను అప్పుడప్పుడు పార్కు, టూర్లకు తీసుకుని పోవడం వలన వాళ్ల మానసిక ఆరోగ్యం మెరుగు అవుతుంది.అలాగే డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలి ఆయన హెచ్చరించారు. హాస్టల్లో ఉన్న పిల్లలకు ఎక్కువ శాతం ఎలర్జీ వస్తది కావున గజ్జి తామర రాకుండా ఉండాలంటే తడి దుస్తులు ధరించకూడదు . కావున పొడి దుస్తులు ధరించాలి అని తెలిపారు. ఒకవేళ వ్యాధులు వస్తే వెంటనే చర్మవ్యాధుల డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సునీత , వైస్ ప్రిన్సిపాల్ ఏ రీనాధారిదేవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి స్వప్నలత , కే శైలజ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, టీచింగ్ స్టాఫ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి

- సర్పంచ్ అభ్యర్థులకు మైక్ పర్మిషన్‌పై స్పష్టమైన సూచనలు
- ప్రచారంలో పాల్గొనే ఉద్యోగులపై చర్యలు తప్పవు: అధికారులు
- ఎన్నికల కోడ్ అమలు – 50 వేలకుపైగా నగదు వెంట తీసుకువెళ్లొద్దని హెచ్చరిక



**మధిర ప్రజా జ్యోతి** మధిర మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలు సమగ్రంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఓటరు, ప్రతి అభ్యర్థి భూమిక కీలకమని అధికారులు సూచించారు. మండలంలో రెండు సర్పంచ్ పదవులు, 32 వార్డు సభ్యుల పదవులు ఏకగ్రీవంగా పూర్తయ్యాయని తెలిపారు.సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులు మైక్ పర్మిషన్ కోసం మీ సేవలో వంద రూపాయలు చలానా చెల్లించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని, అనంతరం పోలీసు శాఖ నుంచి ఎన్వోసీ తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి వేతనం తీసుకునే ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున అయిదు పదివేల కంటే ఎక్కువ నగదు చేతిలో తీసుకువెళ్లొద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసేందుకు వెనుకాడబోమని వెల్లడించారు.ఈ మేరకు మధిర తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సీఐలు రమేష్, మధు, రూరల్ ఎస్సై లక్ష్మి భార్గవి విలేకరుల సమావేశంలో వివరించారు.

## భారీ జన సందోహం నడుమ గుర్రం శ్రీను నామినేషన్

- హాజరైన కాంగ్రెస్ నేత మట్టా దయానంద్..






**తల్లాడ, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్):**తల్లాడ మండలంలోని పినపాక గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుర్రం శ్రీనివాసరావు బుధవారం భారీ జన సందోహం నడుమ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామస్తులు అందరి నడుమ భారీ ర్యాలీ నిర్వహించి ఆయన నామినేషన్ దాఖలు చేశారు. గుర్రం శ్రీనివాసరావు గ్రామస్తులందరితో ఉంటూ కలిసి ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అందే విధంగా చూసుకుంటారు. ఈ నేపథ్యంలో జనరల్ కేటాయించడంతో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుక చౌదరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు అనుచరులుగా ఉన్నారు. ఎన్నికల్లో ఆయన గెలుపొంది ప్రజలకు సేవ చేయాలని గ్రామస్తులు అందరితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో పోటా పోటీగా సర్పంచుల నామినేషన్ల పరంపర

- నేడు నామినేషన్ కై ప్రణాళికతో అభ్యర్థులు

**కల్లూరు డిసెంబర్ 03 ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలో జోరు అందుకున్న సర్పంచులు మరియు వార్డు సభ్యుల నామినేషన్లు బుధవారం కల్లూరు మండల పరిధిలోని పోచారం నామినేషన్ స్వీకరణ కేంద్రంలో మర్లపాడు గ్రామ పంచాయతీకి చెందిన చిమ్మిరాల సురేష్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా మండలంలోని తొలి నామినేషన్ దరఖాస్తు అందజేశారు. అనంతరం కల్లూరు మండలం లోని 23 గ్రామ పంచాయతీలలో సర్పంచులు వార్డు మెంబర్లు భారీ సంఖ్యలో నామినేషన్లు వేసేందుకు కల్లూరు మండలం లోని 10 నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో భారీ సంఖ్య లో సర్పంచుల రేసులో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి, పోటా పోటీగా వార్డు మెంబర్స్ మరియు బలపరిచే సభ్యులతో పోటీగా నామినేషన్ దరఖాస్తులు అందజేశారు. వెన్నవల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వేల్పుల స్వాతి, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా ఖమ్మం పాటి లక్ష్మి లు పెద్ద కోరుకొండి నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సర్పంచుల నామినేషన్లను, వార్డు సభ్యుల నామినేషన్లను దరఖాస్తులను ఆర్వో అధికారులకు అందజేశారు. లింగాల గ్రామపంచాయతీ నామినేషన్ల స్వీకరణ కేంద్రం నందు పాయపూరు గ్రామపంచాయతీకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దరఖాస్తులు అందజేశారు. చంద్రుపట్ల గ్రామపంచాయతీలో నామినేషన్ స్వీకరణ కేంద్రం నందు చంద్రుపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బండి వాణి, బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కాటమనేని విజయలక్ష్మి, ముగ్గు వెంకటాపురం బిజెపి సర్పంచి అభ్యర్థిగా కల్లేపల్లి వరలక్ష్మి నామినేషన్ దరఖాస్తులు అందజేశా రు. కల్లూరు మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో నేడు నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు ఆయ పార్టీల కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల ఆర్వోలు ఏఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు జిపిఓలు అధికారు లు పోలీస్ శాఖ సిబ్బంది కల్లూరు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఆ పరమేశ్వరుని దయతో రామన్నపాలెం పరమేశ్వరికి దక్కిన అరుదైన గౌరవం





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికలలో మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామ చరిత్రలోనే దాదాపు 30 సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీ అభ్యర్థి ఏకగ్రీవం మరియు పదికి పది వార్డులను కైవసం చేసుకోవడం విశేషం ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేమిరెడ్డి పరమేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నుకోబడి చరిత్ర సృష్టించింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ పరమేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క గారి ఆశీస్సులతో రానున్న రోజుల్లో గ్రామాన్ని మునుపెన్నడు చేయని రీతిగా గ్రామాభివృద్ధిని చేస్తానని ముఖ్యంగా విద్యా వైద్య సదుపాయాలు అందరికీ అందేలా కృషి చేస్తానని గ్రామంలో ఉన్న అన్ని రకాల సమస్యలకు పరిష్కార మార్గం చూపుతానని ఆ పరమేశ్వరుడి దయ గ్రామ ప్రజల ఆదర అభిమానాలు ఎల్లప్పుడూ నా మీద ఉండాలని ఆమె కోరారు ఇంతటి అద్భుతమైన విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నందిగం ప్రభాకర్ రావు క్లస్టర్ ఇంచార్జ్ నందిగం సందీప్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిలూరి నాగిరెడ్డి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తల్లపురెడ్డి బాలాజీ రెడ్డి జిల్లెల్ల వెంకటరామిరెడ్డి బొబ్బిళ్ళ పాటి బాబురావు బొబ్బిళ్ళ పాటే లోకయ్య వేమిరెడ్డి వెంకటప్ప రెడ్డి తదితరులు పాల్గొని నూతన సర్పంచ్ పరమేశ్వరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేంసూరులో ప్రారంబమైన నామినేషన్ పర్వం







**వేంసూరు నవంబర్ 3 ప్రజాజ్యోతి**మండలంలో మొత్తం 12 సర్పంచ్ , 32 వార్డు లకు అభ్యర్థులు నామినేషన్లు వేశారుఅత్యధికంగా కేజీ మల్లెల నామినేషన్ కేంద్రం నుంచి ఐదు సర్పంచ్ నామినేషన్లు, 21 వార్డు సభ్యులుగా నామినేషన్లు వేశారు ముఖ్యంగా దుద్దెపూడి గ్రామంలో అత్తకోడళ్ళు నామినేషన్ వేయటం జరిగింది భరణిపాడు గ్రామంలో బి ఆర్ ఎస్ తరుపున లంకా రాధ సర్పంచ్ గా నామినేషన్ వేయటం జరిగింది వెంకటాపురం నామినేషన్ కేంద్రంలో మూడు వార్డులకు నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులుకుంచపర్తి గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా నెల్లూరి స్పందన నామినేషన్ దాఖలు మొద్దులగూడెం నామినేషన్ కేంద్రం నుంచి మూడు వార్డు లకు వైయస్ బంజార గ్రామస్తులు నామినేషన్ దాఖలుఅడసర్లపాడు గ్రామం నుంచి మాజీ సర్పంచ్, సహకార సంఘం అధ్యక్షులు కాటే జమలరావు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని,ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు.కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు పలు అంశాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు.ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోవద్దని, డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులు కూర్చోరాదని అన్నారు. ఆటోను కండిషన్‌లో ఉంచుకునేలా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే వెంటనే ఫస్ట్ ఎయిడ్ నిమిత్తం ఆసుపత్రులకు తరలించి మానవత్వం చూపించాలన్నారు. ఆటోలకు హైఓల్టేజీ బల్బులు అమర్చి ఎదురుగా వచ్చే వారికి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ప్రయాణికులు ఇబ్బందులకు గురైతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రేగులచలక గ్రామపంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం తుమ్మల

- నాయకత్వంలో సర్పంచ్ కాంగ్రెస్ కైవసం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రఘునాధపాలెం మండలం రేగుల చలక గ్రామపంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి ఎండపల్లి రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కోయచలక ఎంపీటీసీ పరిధి ఇన్చార్జి ఎర్రం బాలగంగాధర్ తిలక్,రేగుల చలక గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కన్నం ప్రసన్న కృష్ణ,కోయచిలక గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పాలెపు వెంకటరమణ ఈ సందర్భంగా వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తోడ్పడాలని కోరారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్, వార్డ్ మెంబర్లు ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలకు, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, యువ నాయకులు తుమ్మల యుగంధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి సైదుబాబు,గుత్తా వెంకటేశ్వరరావు,చంద్ర రాంబాబు కి ధన్యవాదాలు తెలిపారు.

# చొప్పకట్లపాలెం స్కూల్ లో స్పెషల్ ఆఫీసర్ తనిఖీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బోనకల్ మండలంలోని చొప్పకట్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కె విజయభాస్కర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థుల హాజరును పరిశీలించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ప్రోగ్రామ్ ను కూడా పరిశీలించారు. ఇక్కడ 80% నుండి 90% వరకు పిల్లలు చదువుకుంటున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు స్పెషల్ ఆఫీసర్ కు నివేదించారు.విద్యార్థులకు స్కూల్ లో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. ఇక్కడ ఉన్నటువంటి 40 మంది పిల్లలకు ఈ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నట్లు తనిఖీ అధికారులు గమనించారు. తమ పిల్లలకు అందిస్తున్న తరహాలోనే పాఠశాల సిబ్బంది చాలా శ్రద్ధతో వంట చేశారని ప్రశంసించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బోనకల్ మండలంలోని దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాను

- గత 20 సం.. నుండి ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నాను
- కిష్టారం సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా రావి నాగేశ్వరరావు



**సత్తుపల్లి డిసెంబర్03(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బుధవారం నుండి నామినేషన్ ప్రక్రియ షురూ వేగంగా ప్రారంభమైంది. మండల పరిధిలోని కిష్టారం గ్రామం నుండి స్వతంత్ర అభ్యర్థిగా రావి నాగేశ్వరరావు సర్పంచ్ పదవి కోసం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కిష్టారం గ్రామ ప్రజలు ఆశీర్వదించి, అభినందించి,గెలిపిస్తే అభివృద్ధిలో ఉత్తమ పంచాయతీగా తీర్చి దిద్దుతానని అన్నారు. గత 20 సంవత్సరాలు కాలం నుండి ఒకే పార్టీలో పని చేస్తూ,ఎంతోమందికి సేవలందిస్తూ,సింగరేణి సంస్థలో భూములు కోల్పోయిన వారిని పై అధికారుల దగ్గరికి తీసుకెళ్లి డబ్బులు ఇప్పించానని, గ్రామాల్లో ఫంక్షన్లకు ఉచితంగా వాటర్ అందించానని, సింగరేణి కంపెనీతో ధర్నా చేసి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించానని, శైలో బంకర్ వలన గ్రామస్తులు అనారోగ్యం పాలవుతుంటే ధర్నాలు చేసి, అనేక పోరాటాలు చేసి నూతనంగా గృహాలు నిర్మించానని, కరోనా టైంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40 మందికి భోజనాలు,పల్స్, ఆక్సిమేటర్లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారికి అన్ని విధాల దాతల సహకారంతో అందించానని, గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు పడుతుంటే కిరాణా, సరుకులు,కూరగాయలు అందించానని, దాతల సహకారంతో గ్రామంలో సిసి కెమెరాలు, ట్రాక్టర్, మహాప్రస్థానం వ్యాన్,ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేశామని, పాఠశాల కోసం రూ..3 లక్షలు రూపాయల నిధిని సమకూర్చి,ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకారంగా ఉండే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలందరూ నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే కిష్టారం గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని, సింగరేణి ఫండ్స్ తోటి కమ్యూనిటీ హాల్,సిసి రోడ్లు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి,పార్క్, పొల్యూషన్ కేంద్రం, హాస్పిటల్ ఏర్పాటు చేపిస్తానని, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి ఏ లోటు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, గత 20 సంవత్సరాలు నుండి స్వార్థం లేకుండా ప్రజలకు సేవలు చేస్తున్నానని, ప్రజలందరూ కలిసి గెలిపిస్తే స్వార్థం లేకుండానే ప్రజలకు మరింత సేవలు చేస్తానని, గ్రామ ప్రజలందరూ గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.